జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 16-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8



3 లో..

## ఎక్మో విధానంతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం

- చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం
- యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ



# యువతపై సైబర్ వల

నల్గొండ, జులై 15 :
కరీంనగర్‌కు చెందిన ఒక యువకుడు తన ఇంటిలోనే ఉంటూ వర్క్ ఫ్రం హోం ద్వారా సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఏప్రిల్ నెలలో అతని బ్యాంక్ ఖాతా నుంచి 98 వేల రూపాయలు సంతోష్‌కుమార్ బహేలి అనే గుర్తుతెలియని వ్యక్తి ఖాతాకు బదిలీ అయ్యాయి. ఈ మేరకు బాధితుడికి బ్యాంక్ నుంచి మెస్సేజ్ వచ్చింది. అయితే తాను ఎలాంటి లింక్‌లు, మెస్సేజ్‌లు ఓపెన చేలేదని, బ్యాంక్ లావాదేవీలు కూడా జరపలేదని బాధితుడు పోలీసులకు తెలిపాడు. వెంటనే బ్యాక్‌కు వెళ్లి స్టేట్‌మెంట్ పరిశీలించగా ఈ విషయం తెలిసింది. మెస్సేజ్‌లు, ఆనలైన లింక్‌లు ఓపెన చేసిన మరుక్షణంలో బ్యాంక్ ఖాతాలు ఖాళీ అవుతున్నాయి. సైబర్ నేరగాళ్లు ఆనలైనలో వల వేస్తూ స్పందించిన వ్యక్తుల ఖతాలను నిమిషాలలో ఖాళీ చేస్తూ డబ్బులు దోచుకుంటున్నారు. ప్రస్తుత అత్యాధునిక సాంకేతికత అందివచ్చిన రోజుల్లో ఒక మొబైల్ చేతిలో ఉంటే చాలు ప్రపంచం చుట్టిరావచ్చు. అందివచ్చిన ఇదే సాంకేతికను కొందరు సైబర్ నేరగాళ్లు మోసాలకు ఉపయోగిస్తూ యువత, సామాన్యులు మొదలుకొని విద్యావంతులు, మేధావులను కూడా బోల్తాకొట్టిస్తున్నారు. బ్యాంక్ లావాదేవీలు, ఆనలైన షాపింగ్, ఆర్‌టీఓ ఫీజులు, పన్నులు చెల్లింపు, మున్సిపల్ టాక్స్, విద్యుత బిల్లులు, ఎల్ఐసీ, రుణాలు వంటి సేవలు మొబైల్ ఫోన ద్వారా ఇంటిలో కూర్చుని పనిపూర్తి చేసే సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఇదే సమయంలో ఆ సాంకేతికతనే సైబర్ నేరగాళ్లకు తిరుగులేని ఆయుధం కూడా అవుతోంది. అప్రమత్తత, అవగాహనతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్టవేయవచ్చని పోలీసులు చెబుతున్నారు.

## వలిగొండ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి

- రోడ్డు పాడైపోవడంతో జనం నరకం చూస్తున్నారు
- వలిగొండ రహదారిపై బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో
- వాన నీటి కాలువ (నాలా) స్థలాన్ని ఆక్రమిస్తే అధికారులకు పట్టదా
- అధికార పార్టీ అండతోనే కబ్జాలు.. వెంటనే విచారణ జరపాలి
- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్

3 లో..



చౌటుప్పల్,జులై 15 ( ప్రజా జ్యోతి ): చౌటుప్పల్ - వలిగొండ ప్రధాన రహదారి నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణ పనుల జాప్యాన్ని నిరసిస్తూ మంగళవారం చౌటుప్పల్ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్, నాలా పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీ.. ప్రైవేట్ బస్సు బోల్తా

- దండు మల్కాపురం వద్ద తప్పిన పెను ప్రమాదం
- పది మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు



2 లో..

## పోలీస్ అక్క కార్యక్రమం



**నడిగూడెం, జులై 15, ప్రజా జ్యోతి:**
తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పోలీస్ అక్క కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. నడిగూడెం మండల కేంద్రంలో గల కేజీబీవీ నందు బుధవారం పోలీస్ అక్క కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై తేజస్విని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికల పట్ల ఎవరైనా అమర్యాదగా, దురుసుగా ప్రవర్తించినట్లయితే చట్టరించా చర్యలు ఉంటాయని తెలిపారు. నడిగూడెం మండల పోలీస్ అక్కగా మహిళా కానిస్టేబుల్ మమతను నియమించినట్ల తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు నేరుగా పోలీస్ అక్కకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జవహర్ లాల్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు: కీసర సంతోష్ రెడ్డి



**మోతె, జూలై 15 (ప్రజా జ్యోతి):**
మోతె మండల పరిధిలోని బల్లు తండాకు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా జవహర్ లాల్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు . విషయం తెలుసుకున్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి జవహర్ లాల్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి జవహర్ లాల్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమనికొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి సమిష్టి కృషి

**చింతపల్లి జులై 15(ప్రజాజ్యోతి):**



గ్రామ అభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని సమస్యల పరిస్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచి ఉజ్జిని హేమలత తెలిపారు. బుధవారం గడియగౌరరం గ్రామపంచాయతీలో సర్పంచి ఉజ్జిని హేమలత ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని ముఖ్యంగా త్రాగునీరు,విద్యుత్ సమస్య లేకుండా చూడాలని గ్రమస్తులు కోరారు. దీంతోపాటు పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజలే కీలకపాత్ర కావాలని సర్పంచి తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తేవాలని గ్రామస్తులని కోరారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచి ఉజ్జిని హేమలత నరేందర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి అధిరాల కృష్ణయ్య,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి కృష్ణ,జిపిఓ పాండు,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీ.. ప్రైవేట్ బస్సు బోల్తా

**- దండు మల్కాపురం వద్ద తప్పిన పెను ప్రమాదం- పది మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు**





**చౌటుప్పల్, జూలై 15 ( ప్రజా జ్యోతి ):**
చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం సమీపంలో జాతీయ రహదారి-65పై బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రెండు బస్సులు ఢీకొన్న ఘటనలో పది మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం... దండు మల్కాపురం గ్రామంలోకి వెళ్లే జాతీయ రహదారి 65 యూటర్న్ వద్ద ముందు వెళ్తున్న ప్రైవేట్ కంపెనీకి చెందిన బస్సును దిల్ సుఖ్ నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంతో ప్రైవేట్ బస్సు అదుపుతప్పి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కాగా, ప్రమాదంతో కొద్దిసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



# ట్రాఫిక్ నిబంధనలే ప్రాణాలకు భరోసా

**- రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు-- ట్రాఫిక్ సీఐ ఎన్. వెంకటేష్**




**చౌటుప్పల్, జూలై 15 ( ప్రజా జ్యోతి ) :**
ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ ఎన్. వెంకటేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం చిన్నకొండూరు జెడ్పీహెచ్ఎస్‌లో లా అండ్ ఆర్డర్ సీఐ మన్మధ కుమార్ తో కలిసి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలకు దారితీసే ప్రధాన కారణాలు, ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీటుబెల్ట్ వినియోగించకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగించడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనలు ప్రాణాంతక ప్రమాదాలకు కారణమవుతాయని తెలిపారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడమే కాకుండా తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లోనూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. "సేఫ్టీ ఫస్ట్ -- స్పీడ్ లాస్ట్", "హెల్మెట్ ఆన్ -- లైఫ్ ఆన్" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ట్రాఫిక్ సీఐ ఎన్. వెంకటేష్ పిలుపునిచ్చారు.

# కోళ్లఫారాలను తొలగించేవరకు నిరాహారదీక్ష

**ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా**



**చింతపల్లి జులై 15(ప్రజాజ్యోతి):**
మండలంలోని హోమంతలపల్లి గ్రామ చివర్లో ఉన్న కోళ్లఫారాలను తొలగించాలని జరుపులతాండ, జాల్ తండా వాసులు కోళ్లఫారాల్లో బుధవారం టెంటు వేసుకొని వంటావార్పుతో నిరాహారదీక్ష చేపట్టారు. కోళ్లఫారాలు ఉన్న కొద్దిపాటి దూరంలోనే ఈ తండాలు ఉన్నాయి. దీంతో వాటినుండి వెలువడే దుర్వాసన, ఈగల,దోమలు విపరీతంగా రావడంతో తాండవాసులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో ఇప్పటికే రెండు నెలల్లోనే దవాఖానపాలైనట్లు తెలిపారు. నిత్యం తండాల్లోకి విపరీతంగా ఈగలు వచ్చి ఆహర పదార్థాల్లో వాలడంతో ఎలాంటి రోగాల బారిన పడుతామో అని భయాందోళనకు గురవుతున్నట్లు వచ్చిన పోలీసులకు తెలిపారు. ఇప్పటికే కోళ్లఫారాలను తొలగించాలని మండలంలోని రెవెన్యూ,మండల పరిషత్,పోలీస్టేషన్, లలో ఫిర్యాదు చేరినట్లు తాండవాసులు తెలిపారు. అయితే మండలంలోని పిర్యాదు చేసినప్పటికీ పలు శాఖల అధికారులు స్పందించకపోవడంతో జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు. ఇప్పటికీ అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో కోళ్ల ఫారం ముందు టెంట్ వేసుకొని ధర్నాకు దిగినట్టు గిరిజనులు తెలిపారు. కోళ్లఫారాల వాళ్ళన ప్రజల ప్రాణాలు పోతున్న అధికారులు పాటించుకోరా అంటూ మండిపడుతున్నారు.



## ఉద్యోగం కోసం ఆమరణ నిరాహార దీక్ష

**- పులిచింతల జెన్కో గేటు వద్ద కాంట్రాక్టు కార్మికుల ఆందోళన**



**చింతలపాలెం, జూలై 15 (ప్రజాజ్యోతి):** పులిచింతల జెన్ కో విద్యుత్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం బుధవారం నుంచి ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోయిన, నిర్మాణ సమయంలో ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులు గత కొద్ది రోజులుగా జెన్కో ప్రధాన గేటు వద్ద ఆందోళనలు చేపడుతున్న విషయం తెలిసిందే. తమ సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆందోళనను తీవ్రతరం చేస్తూ బుధవారం నుండి ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. కాంట్రాక్టు కార్మికులను ప్రస్తుతం అమల్లో ఉన్న "ఆన్ పార్ విత్ ఆర్టిజన్" హోదా నుంచి పూర్తి స్థాయి ఆర్టిజన్లుగా గుర్తించి, సంబంధిత సర్వీస్ ప్రయోజనాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని, జెన్కో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీ మేరకు శాశ్వత ఉద్యోగాలు కల్పించకుండా 16 ఏళ్లుగా కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల స్థానికంగా పనిచేస్తున్న 12 మంది కాంట్రాక్టు ఉద్యోగులను విధుల నుంచి తొలగించి, వారి స్థానంలో ఇతర ప్రాంతాల నుంచి ఆర్టిజన్లను నియమించడం అన్యాయమని ఆరోపించారు. గతంలో శాశ్వత ఉద్యోగాల కోసం కోర్టును ఆశ్రయించగా, కేసులు ఉపసంహరించుకుంటే ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని జెన్కో ఉన్నతాధికారులు హామీ ఇవ్వడంతో కేసులు ఉపసంహరించుకున్నామని, అయితే ఆ హామీ ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. తమకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, తొలగించిన స్థానిక కాంట్రాక్టు ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని, పూర్తి స్థాయి ఆర్టిజన్ హోదాతో అన్ని సర్వీస్ ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆమరణ నిరాహార దీక్ష కొనసాగుతుందని కార్మికులు తెలిపారు.

## ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకోవాలి

**-ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది**

**-బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చిన్నపాక శ్రీనివాస్**



**రామన్నపేట, జూలై 15 (ప్రజా జ్యోతి):** ప్రతి ఓటరు ఓటు హక్కును కాపాడుకోవాలని నిర్లక్ష్యం చేయరాదని జిల్లాలోని జరుగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ప్రక్రియ అత్యంత కీలకమైందనీ బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చిన్నపాక శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ప్రతి కుటుంబం తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆయన సూచించారు .ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైందని ప్రతి ఓటరు కు ఇచ్చిన ఏమున్యరేషన్ జాగ్రత్తగా నింపి ఎన్నికల అధికారులకు బి ఎల్ ఓ మరియు మరియు పార్టీల బి ఎల్ ఏ ఏజెంట్ పారం అందించాలని చిన్నపాక శ్రీనివాస్ సూచించారు. ఫారం నింపి ఇవ్వని పక్షంలో ఓటు ఉండదని ఆయన తెలిపారు. ఏ ఒక్కరూ ఓటు కూడా మిస్ కాకుండా చూసి బాధ్యతగా మన అందరిపై ఉందని ఇంటింటికి వెళ్లి ఓటరుకు కార్యకర్తలు సూచించాలని తెలిపారు.. ఎవరైతే సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు నిస్పక్షపాతంగా పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆయన కోరారు.

## ఎక్మో విధానంతో ఊపిరితిత్తుల చికిత్సలో సరికొత్త విప్లవం

**-చివరిదశ ఊపిరితిత్తుల వైఫల్యానికి అత్యంత అధునాతన వైద్యం**

**-యశోద హాస్పిటల్స్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 15(ప్రజాజ్యోతి):** తీవ్రమైన శ్వాసకోశ సమస్యలతో, ఊపిరితిత్తులు పూర్తిగా దెబ్బతిని ప్రాణాపాయ స్థితికి చేరుకునే రోగులను కాపాడటంలో ఎక్మో కృత్రిమ గుండె ఊపిరితిత్తుల పరికరం విధానం ఒక సంజీవనిలా మారుతుందని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ తపస్వి కృష్ణ కాత్రగడ్డ తెలిపారు.బుధవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె ఈ అత్యంత సంక్లిష్టమైన వైద్య విధానం యొక్క విశిష్టతను, మౌలిక సదుపాయాల వివరాలను వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని రోగులకు అంతర్జాతీయ స్థాయి క్రిటికల్ కేర్ వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుబాటులోకి వచ్చాయో వివరించడానికి, చివరి దశ ఊపిరితిత్తుల వ్యాధిగ్రస్తుల్లో భరోసా నింపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ప్రాణం నిలిపే ఎక్మో విధానంలో చివరి దశ ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ లేదా శ్వాసకోశ వైఫల్యం వల్ల ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్‌ను అందించే సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినప్పుడు ఈ వెనో-వీనస్ ఎక్మో లైఫ్ సపోర్ట్ విధానాన్ని ఉపయోగిస్తామని తెలిపారు.ఈ విధానంలో అత్యాధునిక యంత్రం శరీరం వెలుపల ఉంటూ కృత్రిమ ఊపిరితిత్తుల వ్యవస్థలా పనిచేస్తుందన్నారు. ఇది శరీరం నుండి ఆక్సిజన్ లేని చెడు రక్తాన్ని గ్రహించి, దానికి పూర్తి ఆక్సిజన్‌ను అందించి, కార్బన్ డయాక్సైడ్‌ను తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుందని తెలిపారు.ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన రోగులకు,దాత దొరికే వరకు ప్రాణాలను నిలిపి ఉంచడానికి ఈ సాంకేతిక విధానం అత్యంత కీలకమైందని వివరించారు.ఈ ఎక్మో విధానంలో ఉన్న రోగులకు ఊపిరితిత్తుల మార్పిడి చేయడం వైద్యశాస్త్రంలోనే అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ అన్నారు. రక్తం గడ్డకట్టడం, అధిక రక్తస్రావం వంటి తీవ్రమైన సాంకేతిక ప్రమాదాలను అధిగమిస్తూ గుండె ఊపిరితిత్తుల నిపుణులు, అనస్థీషియా వైద్యులు, ఐసీయూ నర్సింగ్ బృందం సెకన్ల సమన్వయంతో వ్యవహరించి ఈ సుదీర్ఘ శస్త్రచికిత్స ప్రక్రియను విజయవంతం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల వ్యాధి చివరి దశకు చేరినంత మాత్రాన ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని, ఎక్మో వంటి అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన వైద్య విధానం ద్వారా ప్రాణాలు నిలపడం సాధ్యమేనని స్పష్టం చేశారు.శస్త్రచికిత్స అనంతరం అందించే ప్రత్యేక అంతర్జాతీయ క్రిటికల్ కేర్ ప్రోటోకాల్స్ ద్వారా రోగులను ఎక్మో యంత్రం, వెంటిలేటర్ల నుండి సురక్షితంగా తొలగించి, కొత్త ఊపిరితిత్తులతో స్వయంగా శ్వాస తీసుకునేలా చేస్తామని అన్నారు. ఆ తర్వాత క్రియాశీల శారీరక వ్యాయామాల ప్రక్రియ రిహాబిలిటేషన్ ద్వారా రోగులు సాధారణ జీవితాన్ని గడిపేలా ఈ చికిత్సా విధానం తోడ్పడుతుందని వివరించారు.ఈ సమావేశంలో యశోద హాస్పిటల్స్ మార్కెటింగ్ విభాగం సీనియర్ మేనేజర్ పరమేష్, మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ రోడ్డు పనులను వెంటనే చేపట్టాలి

**- రోడ్డు పాడైపోవడంతో జనం నరకం చూస్తున్నారు- వలిగొండ రహదారిపై బైఠాయించిన బీఆర్ఎస్ శ్రేణులు**

**రాస్తారోకో- వాన నీటి కాలువ (నాలా) స్థలాన్ని ఆక్రమిస్తే అధికారులకు పట్టదా**

**- అధికార పార్టీ అండతోనే కబ్జాలు.. వెంటనే విచారణ జరపాలి**

**- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్**





**చౌటుప్పల్,జులై 15 ( ప్రజా జ్యోతి ):** చౌటుప్పల్ - వలిగొండ ప్రధాన రహదారి నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణ పనుల జాప్యాన్ని నిరసిస్తూ మంగళవారం చౌటుప్పల్ కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్, నాలా పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో నిత్యం రాకపోకలు సాగించే వాహనదారులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధూళి, గుంతలమయంగా మారిన రోడ్డు వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం సరికాదన్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ నాలా స్థలాన్ని స్థానిక వార్డు కౌన్సిలర్ ఆక్రమించి, అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన పార్టీకి చెందిన సదరు కౌన్సిలర్ అక్రమాలకు పరోక్షంగా సహకరిస్తున్నారని విమర్శించారు.నాలా భూములను ఆక్రమించిన వారిపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. తక్షణమే వలిగొండ రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, లేనిపక్షంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రమాణాలు కాపాడాలి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్



**భువనగిరి,జులై 15(ప్రజాజ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ని,భువనగిరి పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో, యాదాద్రి జిల్లా,ఎస్పీ అక్షంక్ష్ యాదవ్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత పై ఆర్టిఓ అధికారులతో కలిసిరాయగిరి మరియు,పగిడిపల్లి లో రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.రోడ్డు భద్రత ప్రమాణాలు ఏ విధంగా పాటించాలని ట్రాఫిక్ సీఐ మధుసూదన్ ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కార్ నడిపేటప్పుడు, సీట్ బెల్ట్ ధరించాలని మరియు టు వీలర్ నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు.అదే విధంగా మద్యం సేవించి,వాహనాలు నడపడం నేరమని అన్నారు. అలాగే అతి వేగం తోఅజాగ్రత్త తో వాహనాలు నడప కూడదని అలా వాహనాలు, నడిపితే ప్రజల ప్రాణాలు పోతాయని ప్రాణాలు పోతే తిరిగి రావని దానితో మీ భార్య పిల్లల చక్కటి భవిష్యత్ రోడ్డు పాలవు తుందని తెలిపారు.ప్రతి ఒక్కరు విధిగా రోడ్డు లైసెన్స్ మరియు ఆర్సీ కలిగి ఉండాలని అన్నారు. ట్రాఫిక్ చలాన నుండి తప్పించుకోవడానికి నెంబర్ ప్లేట్ లు టాంపరింగ్ చేయడం,మోటర్ వెహికిల్ యాక్ట్ ప్రకారం నేరమని అటువంటి వారికి చలానతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.ట్రాఫిక్ రూల్స్ అతిక్ర మించకూడదని పోలీస్ వారికి సహకరించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్ అధికారులు, మరియు సిబ్బంది,ఆర్టిఓ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి- సిఐటియు



**నాంపల్లి, జులై,15(ప్రజా జ్యోతి):** తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నాంపల్లి మండల ఐకెపి వివోఏలు సిఐటియు యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర వివోఏలకు మేం అధికారంలోకి వస్తే రూ.18 వేలు కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండు ఏళు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలతో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్,ఉల్లాస్ యాప్ లో పని ఆపాలని, ఆన్లైన్ పని ఆపాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పై కార్మిక వర్గం కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ పర్మినెంట్ ఇవ్వాలని పోరాడుతుంటే పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం కోసం అవకాశం ఇచ్చారని విమర్శించారు. వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు చిలుముల దుర్గయ్య మాట్లాడుతూ సేర్ప్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. వివోఏల సమస్యలన్నీ పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత, కో కన్వీనర్ రేవెల్లి యాదయ్య, సిఐటియూలో చేరిన వారు వివో ఏలు సంతోష అలివేలు వల్లి బిక్షపొమ్మ ఏ కవిత ఏ కవిత రజిత మమత యాదమ్మ భవాని అన్నపూర్ణ శ్రీలతమ్మ పద్మ లక్ష్మి వసుమతి జానకమ్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీఐటీయూ



**ఆత్మకూరు, జూలై 15 (ప్రజా జ్యోతి) :** కార్మిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి పాండు, జిల్లా సహాయ కార్యదర్శి పైళ్ళ గణపతి రెడ్డి విమర్శించారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని వైబిఆర్ ఫంక్షన్ హాల్లో నోముల స్వామి అధ్యక్షతన నిర్వహించిన సీఐటీయూ మండల జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడారు.కార్మిక చట్టాలను బలహీనపరుస్తూ కనీస వేతనాలు, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత వంటి హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో వేముల బిక్షం,తుమ్మల సత్యనారాయణ రెడ్డి, కూరెళ్ల కిష్టయ్య, రాగడి శ్రీను, సుదగాని రమేష్, కూరెళ్ల సైదులు, వీడి యాదయ్య, కల్లాల లక్ష్మయ్య, కవిత, సంధ్య, పద్మ, ఉప్పలమ్మ, ఎల్లమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



# నేడు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నాంపల్లి, జులై,15(ప్రజా జ్యోతి):** ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో నాంపల్లి మండలంలో వివిధ గ్రామాల లబ్ధిదారులకు13,61,500 రూపాయల 42 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ 16న నేడు మండల కేంద్రంలో పంపిణీ చేయడం జరుగుతుందని నాంపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

# బీజేపీ జిల్లా కార్యవర్గంలో రామలింగయ్యకు చోటు



**ఆత్మకూరు ఎం జూలై 15 (ప్రజా జ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యుడిగా ఆత్మకూరు మండలం పుల్లాయిగూడెం గ్రామ సర్పంచ్ నర్రముల రామలింగయ్యను జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ నియమించారు. పార్టీ కోసం గ్రామ స్థాయి నుంచి నిరంతరం కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రామలింగయ్య తనపై విశ్వాసం ఉంచిన జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్, జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డితో పాటు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు. ఆయన నియామకంపై పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఉన్న అసంపూర్తి పనులు ప్రారంభించాలి



**ఆత్మకూరు, జూలై 15 (ప్రజా జ్యోతి :** ఆత్మకూరు మండలం కూరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూర్ ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించిన ఆయన, అసంపూర్తిగా ఉన్న డైనింగ్ హాల్ పనులను పూర్తి చేయాలని, వర్షపు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. మరుగుదొడ్లకు తలుపులు, తాగునీటి ఫిల్టర్ మరమ్మతు, సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యార్థులకు వెంటనే యూనిఫాంలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాచమల్ల సత్తయ్య, తుమ్మల సత్యనారాయణ రెడ్డి, హనుమంతుల రమేష్, తుమ్మలగూడెం యాదయ్య, మరిపెల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

**-సర్పంచ్ ప్రవీణ్ నాయక్**

**బయ్యారం,జూలై 15. ప్రజా జ్యోతి**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. 10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో 11 వ వార్డ్ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, అప్పటి ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరూ అభివృద్ధిపై దృష్టి సారించలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలోని అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వార్డు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే తమ లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రావి వీరభద్రరావు, వార్డు మెంబర్ ఇరప సాంబశివరావు, సీతారాంరెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, కండపు సుధాకర్, జగన్ కాలనీ వాసులు ఉన్నారు.

## బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జూలకంటి సీతారాం రెడ్డి నియామకం...

**పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు..**

**జూలకంటి సీతారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు**




**బయ్యారం జూలై 15 ప్రజాజ్యోతి**

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా జూలకంటి సీతారాం రెడ్డి నియమితుల య్యారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జూలకంటి సీతారాం రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తూ, గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించి, ఆశీస్సులు అందించిన తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్ కి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మూల మధుకర్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరం సురేందర్, గార్ల సింగిల్ విండో చైర్మన్ దుర్గాప్రసాద్, సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్, డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి, చాగర్లమూడి భాస్కర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

## స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి మిత్రబృందం

**ఆత్మకూర్, జూలై 15 (ప్రజా జ్యోతి):**



ఆపదలో ఉన్న స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటింది జడ్పీహెచ్ఎస్ ఆత్మకూర్ (ఎం) 2007--08 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన మిత్రబృందం. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన గంధమల్ల పాండు ఇటీవల ఖమ్మంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో మృతుడి భార్య గంధమల్ల సరితను ఆమె సహాధ్యాయులు, స్నేహితులు కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబానికి రూ. 62,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిన్నారులకు ధైర్యం చెప్పి, భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 2007--08 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చిన్న తోటి మిత్రులు లు శ్రీకాంత్, కృష్ణంరాజు, సరిత, స్వప్న, మంగమ్మ, మీనా, రాంబాబు, నర్సింహా, మధు, రవి, నవీన్, సంజీవ్, శ్రీధర్, రాము, మల్లేష్, మమత, దేవేందర్, శ్యాంకుమార్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సహాయ కార్యక్రమాన్ని స్థానికులు అభినందించారు.

## స్వల్పకాలిక చికిత్సతో క్షయవ్యాధి దూరం

**-కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ**

**హుజూర్ నగర్ జూలై 15 (ప్రజా జ్యోతి):**



స్వల్పకాలిక చికిత్సతో క్షయవ్యాధి దూరం అవుతుందనీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మఅన్నారు. బుధవారం బూరుగడ్డ గ్రామపంచాయతీ ఆవరణలో క్షయ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ పాల్గొని మాట్లాడుతూ స్వల్ప కాలిక చికిత్సతో టీబి వ్యాధిని దూరం చేయవచ్చుని, 2030 నాటికి దేశం మొత్తాన్ని క్షయవ్యాధి రహితంగా మార్చడం టీబీ ముక్త్ భారత్ లక్ష్యమని తెలియజేశారు. రెండు వారాలకు మించి దగ్గు, బరువు కోల్పోవడం, తేమడలో రక్తజీరలు, రాత్రి వేళల్లో జ్వరం ఉన్నట్లయితే టీబీగా అనుమానించి వెంటనే పరీక్ష చేయించుకోవాల్సిందిగా కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా టీబీ పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో బూరుగడ్డ గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు, ఏం పి ఓ లావణ్య, ఆరోగ్య కార్యకర్తలు ఇందిరాల రామకృష్ణ, ఝూన్సీ రాణి, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోపిడీ వ్యవస్థను అంతం చేసినప్పుడే అమరులకు నిజమైన నివాళి

**సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న,**




**నెల్లికుదురు, జులై 15,(ప్రజా జ్యోతి):**

భారత దేశంలో పీడిత ప్రజలపై సాగుతున్న దోపిడీ పీడన అనిచివేతలను అంతం చేసినప్పుడే విప్లవోద్యమ అమరులకు నిజమైన నివాళి అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తొర్రూ రు డివిజన్ కార్యద ర్శి, ముంజంపల్లి వీరన్న అన్నారు. బుధవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యులు రాయల చంద్రశేఖర్ రెండ వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చిన్నతనం నుండే జీవితా న్ని పేద ప్రజల అభ్యు న్నతి కోసం అంకితం చేసిన విప్లవ శిఖరం రాయల చంద్రశేఖర్ అని అన్నారు. నిర్బంధాలను, అక్రమ కేసులను జైలు జీవితాలను లెక్కచే యకుండా ఉన్నత చదు వులను త్యాగం చేస్తూ ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిరాతనం పోరాడిన వీరుడు రాయల చంద్రశే ఖర్ అని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ సహజ సర్వసంపదలను అధాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పచె ప్పుతూ వ్యతిరేకించిన వాళ్లను దేశద్రోహులుగా ముద్రిస్తున్నారని అన్నారు. భారతదేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పే కుట్రలకు వ్యతిరేకంగా నిలకడగలిగిన రైతాంగ ఉద్యమశీ లో అలుపెరుగని పోరాటం చేసిన మహా నాయకుడు రాయల చంద్రశేఖర్ అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు 420 హామీల అమల్లో పూర్తిగా విఫలమైనారని అన్నారు. దీనిపై దీనిపై దీర్ఘకాలిక విప్లవ ఐక్య కార్యాచరణ రూపొందించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావా లని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు ఇరువు అనిల్, వెంకన్న, రాంజీ, యాకయ్య, బాలు మహేష్, సతీష్ తదితరు లు పాల్గొన్నారు.